తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
15 డిసెంబర్ 2024
పేజీలు : 08



Follow :

# ప్రగతి పథంలో తిర్లాపురం గ్రామపంచాయతీ..

- పేదలకు అండగా సిపిఐ పార్టీ - సర్పంచ్ పాయం కామరాజు..
- భవిష్యత్తులో గ్రంథాలయం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు..
- యువతి యువకులకు సాంకేతిక రంగాలలో శిక్షణ..





మణుగూరు, డిసెంబర్ 14 (జనం సాక్షి): సామాన్య కార్యకర్త నుంచి ఆత్మవిశ్వాసమే ఆయుధంగా మలుచుకొని సర్పంచ్ స్థాయికి ఎదిగి చూపిన గొప్ప నాయకుడు మన పాయం కామరాజు సామాన్య కుటుంబంలో జన్మించి అసమాన ప్రతిభాపాటవాలతో అంచెలంచెలుగా ఎదిగిన కార్య దక్షుడు.. చిన్నతనం నుంచి పల్లె మట్టి వాసన తెలిసినోడు పేదవాని ఆకలి బాధ అనుభవించినోడు వ్యవసాయం అంటే ఎనలేని మక్కువ మనం పండించే పంట ఎంతోమందికి కడుపు నింపుతుందని నమ్మిన వ్యక్తి మన తిర్లాపురం సర్పంచ్ పాయం కామరాజు..ఆయన గురించి తెలుసుకుందాం....

కుటుంబ నేపథ్యం:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో జన్మించారు. ఆయన భాగస్వామి చిట్టెమ్మ, కుమారుడు కోడలు ప్రవీణ్ ,స్వాతి మనవడు మనవరాలు ఉన్నారు. కుమారుడు ప్రవేట్ సంస్థలో పనిచేస్తున్నారు. వీలు దొరికినప్పుడు తండ్రికి చేదోడు వాదోడుగా పని చేస్తారు.

రాజకీయ ప్రస్థానం:
చిన్నతనం నుంచి ఏదైనా తెలుసుకోవాలని జిజ్ఞాస ఆ కోవాలో ప్రశ్నించే తత్వం అలవాటయింది ఆ క్రమంలో 1980లో సిపిఐ పార్టీలో ఓ కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాలను నమ్మి సిపిఐ నాయకులు అయోధ్య సమక్షంలో పార్టీలో చేరారు. ఆ తర్వాత కార్యకర్తల ప్రోత్సాహంతో ఇతని చురుకుదనం కష్టపడే తత్వాన్ని గమనించిన ఆయన 2001లో సిపిఐ పార్టీ నుంచి సర్పంచి అభ్యర్థిగా నిలబెట్టారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా 200 ఓట్ల మెజార్టీతో మొదటిసారి సర్పంచ్ గా గెలుపొందారు. అలా వరుసగా మూడుసార్లు సర్పంచ్ గెలిచి పార్టీ నుంచి ప్రజల అభిమానాన్ని గెలుచుకున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు:
ఎన్నో ఏళ్లుగా తాగడానికి నీళ్లు లేక పేదలు ఇబ్బంది పడుతుంటే అది చూసి గెలిచిన వెంటనే స్వచ్ఛమైన నీరు అందించాలనే తపనతో చిక్కుడు గుంట, దమ్మక్కపేట, సాంబాయిగూడెం, తిర్లాపురం గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించి వారి దాహార్తిని తీర్చడానికి విశేషమైన కృషి చేశారు. ఎంపీపీ నిధులు రూ ఐదు లక్షలతో చిక్కుడు గుంట సాంబాయిగూడెం రామానుజవరం తిర్లాపురం గ్రామాలలో సిసి రోడ్లు కాలువలు నిర్మించారు. ఆర్డబ్ల్యూఎస్ కింద రూ.2 లక్షలతో సాంబాయిగూడెం బావి తవ్వించారు. జడ్పీటీసి సుమారు రూపాయలు ఒక కోటితో ఐదు గ్రామాలలో మెటల్ రోడ్లు, సిసి రోడ్లు సైడ్ కాలవలు, ఇంకుడు గుంటలు నిర్మించారు. వ్యవసాయదారులకు సరైన నీటి సౌకర్యం లేదని గుర్తించి దగ్గరలో ఉన్న సింగరేణి ఉపరితల గనులలో వృధాగా నిలిచి ఉన్న నీటిని ఐదు గ్రామాలలోని చెరువులకు నీటిని పంపించాలని యజమాన్యంతో మాట్లాడి ఒప్పించారు. ప్రతి ఏటా వర్షాకాలంలో వచ్చే నీటిని సాంబాయిగూడెం పేరంటాల చెరువు రామానుజవరం ఊర చెరువు, కొత్త కుంట ,బొంతసాలు కుంట ,ఎర్ర లక్ష్మయ్య కుంట ,బురద వాగు చెరువు, తాటికుంట లలో ఓసీ నీరు ద్వారా చెరువులను నింపి పంటలకు సాగునీరు అందించి రైతులకు మేలు చేశారు. ద్వాక్రా మహిళలకు చేతివృత్తుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాన్ని చూపించారు.

భవిష్యత్ కార్యాచరణ:
మణుగూరు మండలంలో వాణిజ్య వ్యాపార రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతుంది. ఈ క్రమంలో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారు. సాంకేతిక నైపుణ్యం మిగతా 7లో..



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి
## పెద్దపీట వేస్తుంది
భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, డిసెంబర్14, (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన డైట్ మెనూను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరెంట్స్, స్టూడెంట్స్ తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐదవ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ లో డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదానికంటే ప్రస్తుత ప్రభుత్వం 40% పెంచిందని ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో... సంక్షేమ స్కూల్స్,హాస్టల్స్ మరింత బలోపేతం అవుతాయన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలలో, కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు.

## ఐ ఎన్ టి యు సి ని నమ్ముకున్న కార్మికుడికి నష్టం జరగదు ఎమ్మెల్యే పాయం..
### యారంని సన్మానించిన పాయం



బూర్గంపహాడ్ డిసెంబర్ 14 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యుడిగా సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమలోని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ యారం పిచ్చిరెడ్డి నియమితుల సంగతి అందరికీ తెలిసిందే. శనివారం మండల పర్యటనలో విచ్చేసినటువంటి పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు బోర్డ్ సభ్యులుగా కార్మిక సంఘాలకు చెందిన ప్రతినిధులుగా సారపాక ఐటీసీ (ఐఎన్టీయూసీ) నుంచి ఎన్నికైన యారం పిచ్చిరెడ్డి, గారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో రాష్ట్రస్థాయిలో ఈ పదవి దక్కటం మనకెంతో గర్వకారణం అని పిచ్చి రెడ్డి గారికి పదవి నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి. రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి. చైర్మన్ జనక ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం అన్నారు. అలాగే పిచ్చి రెడ్డి గారు కార్మికుల పక్షాన నిలబడి హక్కులు సాధించే విధంగా పోరాడాలని కోరారు. త్వరలో జరగబోతున్న ఐ టి సి ఎన్నికల సమయంలో ఇలాంటి పదవి రావడం హర్షణీయమన్నారు. ఐఎన్టీయూసీ నమ్ముకున్న ఏ కార్మికుడు నష్టం జరగబోదని భవిష్యత్తులో సారపాక ఐటిసి జరగబోయే ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి. సారపాక ఐటీసీ ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి. కృష్ణారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి. చల్ల వెంకట నారాయణ మరియు. ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు..



## ఆరు కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభం
ఆర్టీసీ బస్సు నడిపిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మర్రిగూడ, డిసెంబర్ 14,( జనం సాక్షి) మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఆరు కొత్త బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి, ఆరు కొత్త బస్సులను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం స్వయంగా ఆర్టీసీ బస్సు నడిపిన రాజగోపాల్ రెడ్డి, ఆరు బస్సులను మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గాంధీచౌక్ కమాన్ బజార్ అనుసంధానంగా మినీ బ్రిడ్జిని నిర్మించాలి

**ఖమ్మం, (జనం సాక్షి) :**
గాంధీచౌక్ కమాన్ బజార్ అనుసంధానంగా మినీ బ్రిడ్జిని నిర్మించాలి అని సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం వన్ టౌన్ కమిటీ, 3 టౌన్ కమిటీల ఆధ్వర్యంలో గాంధీచౌక్ మధ్య గేటు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ మరియు మధ్య గేటు నుండి గాంధీచౌక్ సర్కిల్ నుండి గోల్డ్ షాపుల లైన్ నుండి మళ్లీ మధ్య గేట్ వరకు ప్రదర్శన మరియు సంతకాల సేకరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన సభకు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు మాట్లాడుతూ గాంధీ చౌక్ హరకరబాయి సెంటర్, ప్రకాష్ నగర్, సుందరయ్య నగర్ పంపింగ్వెల్ రోడ్డు,ఈ సెంటర్ల నుండి అనేక వేలమంది కమాన్ బజార్ వైపు వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఎప్పుడు రైల్వే గేటు మూసి ఉండడంతో ద్విచక్ర వాహనాలు ప్రయాణికులు పాదచారులు చాలాసేపు వేచి ఉండాల్సి వస్తుంది అలాగే కమాన్ బజార్ నుంచి వచ్చే ప్రయాణికులు కూడా అటువంటి కస్పా బజారు పాత బస్టాండ్ నుండి కమాన్ బజారు నుండి గాంధీ చౌక్ రావాలంటే చర్చి కంపౌండ్ బ్రిడ్జి గాని ఇది పాత బస్టాండ్ దగ్గర బ్రిడ్జి గాని చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది దీనివల్ల సమయం వృధా అవుతుంది మరియు ట్రాఫిక్ అంతరాయం మరియు పెట్రోల్ కూడా ఖర్చవుతుంది. కావున గాంధీ చౌక్ కమాన్ బజార్ ఉన్న మధ్య గేటు దగ్గర మినీ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేటట్లు ఈ ప్రభుత్వం చేయాలని ఈ బ్రిడ్జిని నిర్మించే దిశగా స్థానిక మంత్రులు చొరవ చూపాలని ఆ దిశగా రైల్వే వారికి ప్రతిపాదనలు పంపి నిధులు



కేటాయించే విధంగా మంత్రులు కృషి చేయాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎస్.కె మీరా సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులమీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపాట్ల సుదర్శన్ రఘునాథపాలెం మండలం కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందజేత

**ఖమ్మం, (జనం సాక్షి) :**
నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలను 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల నరేందర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. అలాంటి వారి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, వారు ఆరోగ్యంగా ఉంటేనే స్వచ్ఛ ఖమ్మం సాధ్యపడుతుందన్నారు. పారిశుధ్య కార్మికుల కోసమే రక్షణ పరికరాలైన గ్లౌజులు, బూట్లు, ఇతర దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. వీటిని ఉపయోగించుకొని పారిశుధ్య కార్మికులు పనిచేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పనిచేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్రబాబు పాల్గొన్నారు.



## న్యూ కామన్ డైట్ మెనూపై సమావేశం

టేకులపల్లి, డిసెంబర్ 14 (జనం సాక్షి):
తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసిన న్యూ కామన్ డైట్ మెనూ కోసం విద్యార్థులకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వివరించేందుకు ప్రభుత్వ గిరిజన పాఠశాల కోయగూడెంలో సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టేకులపల్లి డిప్యూటీ తహసిల్దార్ ముత్తయ్య, కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా సురేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి నూతన కామన్ డైట్ మెనూ గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు.విద్యార్థుల ప్రగతి, ఉన్నత చదువులకు వెళ్ళి ఉన్నత శిఖరాలకు వెళ్ళాలని, అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు సందేశాన్ని ఇచ్చి నూతన మెనూ ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి అమర్ సింగ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు బాలరాజు, హము, సైదులు, మోతీలాల్, రాంబాబు, వెంకటేశ్వర్లు,లక్ష్మీనారాయణ, కిషోర్ సింగ్, రవి కుమార్, భద్రూ, మంగమ్మా , జానకి, సామ్యా, డిప్యూటీ వార్డెన్ నాగేశ్వరరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాచలం, డిసెంబర్ 14 (జనం సాక్షి):
భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారిని శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయంతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం లక్ష్మీ ఛాయల అమ్మవారి సన్నిధిలో ఆయనకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు.





# ప్రభుత్వం కనిపిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలి

**ఖమ్మం, (జనం సాక్షి):**
వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. కల్పన సూచించారు. ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంపు లో ఉన్న



షెడ్యూల్ కులముల పాఠశాల స్థాయి బాలుర వసతిగృహం (బి) లో జరిగిన నూతన మెనూ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె స్పెషల్ ఆఫీసర్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన మెనూ ప్రారంభించి, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల వివరాలను, నూతన మెనూ ను వివరించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. రుచికరమైన భోజనం చేసి విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ సుమారు 16 సంవత్సరాల తర్వాత కాస్మోటిక్ చార్జెస్ పెంచటం చాలా సంతోషం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నాలుగో తరగతి సిబ్బంది నరేష్, వెంకన్న, విజయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్.. ముగ్గురికి గాయాలు

జూలూరుపాడు డిసెంబర్ 13 జనంసాక్షి
ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరు మహిళలు, ఓ వ్యక్తికి గాయాలు అయిన సంఘటన జూలూరుపాడు మండలం అన్నారపాడు గ్రామ శివారులో చోటుచేసుకుంది. చంద్రుగొండ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన బచ్చల నరసింహారావు తన భార్య గోపమ్మ కూతురు ఆదిలక్ష్మితో కలిసి జూలూరుపాడు మండలం బచ్చల కొయ్యగూడెం గ్రామంలోని తమ బంధువుల ఇంటికి చావుకు వచ్చి తిరిగి వెళుతుండగా అన్నారుపాడు గ్రామ శివారులోని వాగు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని (టీవీఎస్ ఎక్సెల్) ఢీకొట్టడంతో నరసింహారావు కాలుకి గాయాలు కాగా భార్య గోపమ్మకు చేతికి గాయమైంది కూతురు ఆదిలక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో కొత్తగూడెం తరలించారు..





# సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను

నేరేడుచర్ల,డిసెంబర్ 14 (జనంసాక్షి):
తెలంగాణ విద్యా శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు.శనివారం నేరేడుచర్ల లో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామన్న హామీని ఇప్పుడు విస్మరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్లు, డేటా ఎంట్రీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, స్పెషల్ ఆఫీసర్స్, అటెండెర్స్, తదితర విభాగాలలో తక్కువ జీతాలతో పని చేస్తున్నారని అన్నారు. వీరిని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు రేఖ ఉపేందర్, జి.ఉపేందర్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహకరించాలి

**ఇన్చార్జ్ తహశీల్దార్ లాలూ నాయక్**

**పెన్ పహాడ్, డిసెంబర్ 13 (జనంసాక్షి ) :** ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటీల సభ్యులు సర్వే బృందానికి సహకరించాలని ఇన్చార్జ్ తహశీల్దార్ ధరావత్ లాలూ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ కమిటీల సభ్యులకు అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలలో చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రజా పాలనలో మండల వ్యాప్తంగా ఇండ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 12,156 నమోదయిందని ఇప్పటికే సర్వే ప్రారంభమైన సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా సర్వే బృందానికి తమ సలహాలు సూచనలు అందించాలని ఏమైనా తప్పులు దొర్లితే అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య జీవో నెంబర్ 7 ప్రకారం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలను సబ్సిడీపై మంజూరు చేయడం జరుగుతుందని దీనిని నాలుగు విడతలుగా అందిస్తారని మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు బేస్మెంట్ నిర్మాణం పూర్తయినప్పుడు, గదుల నిర్మాణం పూర్తయినప్పుడు ఒక లక్ష రూపాయలు స్లాబు నిర్మాణం పూర్తయిన తర్వాత 2 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగతా లక్ష రూపాయలు లబ్ధిదారుని ఎకౌంటుకు నేరుగా జమ చేయబడతాయని తెలిపారు. ఇంటి నిర్మాణం 400 చదరపు గజాల స్థలంలో చేపట్టటం జరుగుతుందని. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించడానికి మేకర్, చెకర్ లుగా ఏ ఈ లను కలెక్టర్ నియమిస్తారని వారే ఇంటి నిర్మాణాలను పరిశీలించి ఎప్పటికప్పుడు కలెక్టర్కు నివేదిస్తారని కలెక్టర్ లబ్ధిదారుని ఎకౌంట్ కు నిధులు విడుదల చేస్తారని తెలిపారు. ఈనెల 16 నుండి 31వ తేదీ వరకు సర్వే పూర్తి చేస్తామని ప్రజలు తమ ఇండ్ల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 953 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదటి విడతలో ఇంటి స్థలం కలిగిన వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యతనిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సంజీవ్, ఏవో అనిల్ కుమార్,సూర్యాపేట హౌసింగ్ ఏఈ రాంబాబు, మున్సిపాలిటీ ఏఈ వెంకటరామిరెడ్డి, ఏపీఎం అజయ్ నాయక్ ,ఏపీవో రవి, వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## హాస్టల్ యందు మెనూ ఖచ్చితంగా పాటించాలి

- లేకపోతే కఠిన చర్యలు తప్పవు
- పి.ఏ.పల్లి ఎంపీడీవో చంద్రమౌళి

**పి.ఏ.పల్లి, జనంసాక్షి 14 (జనంసాక్షి ) :** పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలోని హాస్టల్ ను మండల స్పెషల్ అధికారి ఎంపీడీవో చంద్రమౌళి శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూని ఆయన ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాల మరియు హాస్టల్ పరిసరాలు,స్టోర్ రూం,కిచెన్,డైనింగ్ హాల్,పాఠశాల కంప్యూటర్ ల్యాబ్,ఆఫీసు రూం లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూని హాస్టల్ యందు కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.వంట సామాగ్రి శుభ్రంగా ఉండాలని,కూరగాయలను కడిగి కొయ్యాలని వంట మనుషులకు సూచించారు.లేకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి,విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు మరియు పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కల్చరల్ యాక్టివిటీస్ చేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి ఎం. లక్ష్మయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, హాస్టల్ సిబ్బంది గోపి, ధనుంజయ,వెంకటమ్మ,దిలీప్, లక్ష్మమ్మ, అంజమ్మ, వెంకటయ్య,విజయ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిరవధిక సమ్మె



**నల్లగొండ రూరల్,డిసెంబర్ 13,(జనంసాక్షి)** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నాల్గవ రోజు నిరవధిక సమ్మె ను ఉధృతంగా కొనసాగించారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు.గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు.సరైన వేతనాలు అందక అర కొర ఇబ్బంది పడుతున్నారు.గత సంవత్సరం క్రితం13 సెప్టెంబర్ ,23 న హన్మకొండ లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు,విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని,ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమకు గురవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని,పెరిగిన నిత్యావసర ధరల వల్ల బ్రతకలేక చస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్,మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి,మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి, కోశాధికారి పుష్పలత, సాయిల్, ఉపాధ్యక్షులు వెంకట్,జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య,ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్,వి రమేష్,వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు,రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. సమ్మెకు వివిధ మండల విద్యాధికారి లు,ఉపాధ్యాయ సంఘాలు,వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిశీలించి తక్షణమే పరిష్కారం చూపాలని లేని యెడల విద్య వ్యవస్థ స్తంభిస్తుందని మండల విద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, వేముల పల్లి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్,నిడమనూరు మండల విద్యాధికారి ఎల్ వెంకన్న,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపల్లి భిక్షపతి,జిల్లా కార్యదర్శి లచ్చిరాం నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సిఐటీయు కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,ఔట రవీందర్ హాజరై మద్దతు తెలిపారు.



## వసతి గృహాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**దేవరకొండడిసెంబర్ 14(జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు శనివారం దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మున్సిపల్ కమిషనర్ వై.సుదర్శన్ పట్టణంలోని ఎనిమిదో వార్డులో ఉన్నటువంటి ఎస్సీ డి డి బాయ్స్ హాస్టల్లు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు పెంచినటువంటి డైట్ చార్జీలను వారికి వివరించారు. మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ఆహారంలో నాణ్యత లోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థుల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీధితోపాటు వార్డు కౌన్సిలర్ నేతల్ల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, తిరందాసు కృష్ణయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, హాస్టల్ వార్డెన్ నాగరాజు, మునిసిపల్ సిబ్బంది రవికుమార్, శ్రీకాంత్, హాస్టల్ సిబ్బంది శివ, సైదులు, భీమమ్మ పాల్గొన్నారు.

## గురుకులాల్లో నాణ్యమైన విద్య , నాణ్యమైన భోజనం డిఎస్ఓ వెంకటేశ్వర్లు



**గుర్రంపోడు మండలం డిసెంబర్ 14 (జనంసాక్షి)** గురుకులాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య లభిస్తుందని మండల ప్రత్యేక అధికారి,డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో నూతన కామన్ డైట్ మెనూను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరల అనుగుణంగా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు పెంచిందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారుక్, ఏ ఎస్ రాజశేఖర్, డీటీలు ఫరీద్, దీపక్, ఆర్ఐసిఎస్ రావుల సైదులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.



## శబరిమలయాత్రకు తరలివెళ్లిన 27 మంది అయ్యప్పస్వాములు

**మాడ్గులపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన 27 మందిభక్తులు కార్తికపున్నమిరోజు అయ్యప్పస్వామి మాలధారణ చేపట్టారు. అయ్యప్పస్వామి దీక్షకాలం పూర్తైనా అనంతరం కన్నె,కత్తి, అయ్యప్పస్వాములు గురుస్వామి కసిరెడ్డి బిక్షంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారంశబరిమల యాత్రకుతరలివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామం లోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కుటుంబసభ్యులు బంధుమిత్రుల వీడ్కోలుతో ప్రత్యేక వాహనంలో శబరి యాత్రకు తరలి వెళ్లారు.ఆరురోజులపాటు కొనసాగే శబరియాత్రలో మార్గమధ్యంలోని అనేకదేవాలయాలు క్షేత్రాలను సందర్శించనున్నట్లు గురుస్వామి కసిరెడ్డి బిక్షంరెడ్డి తెలిపారు.

## మామపై దాడి కేసులో కోడలి రిమాండ్



వేములపల్లి,డిసెంబర్ 13 (జనంసాక్షి): దివ్యాంగుడై వీల్ చైర్ లో కూర్చొన్న మామపై కోడలు చెప్పుతోదాడిచేసిన కేసులో నిందితురాలైన కోడలు గగినపల్లి మణిమాల ను శుక్రవారం రిమాండ్ కు తరలించినట్లు వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.నవంబర్ 20 న భూవివాదంతో మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగినపల్లి బుచ్చిరెడ్డి పై అతని పెద్దకోడలు గగినపల్లి మణిమాల విచక్షణ రహితంగా చెప్పుతో దాడిచేసిన విషయం విదితమే.ఈ వీడియో ఈ నెల 8న సోషల్ మీడియా వేదికగా వైరల్ అయింది. స్పందించిన పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన అనంతరం నిందితురాలిని అరెస్టు చేసి కోర్టుముందు హాజరు పరిచి నట్లు ఎస్ఐ తెలిపారు.

# పోరాట ఓనమాలను నేర్పిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు



భద్రాచలం, డిసెంబర్ 14 (జనం సాక్షి):
 బడుగు బలహీన వర్గాల ప్రజలకు పోరాట ఓనమాలు నేర్పిన ముద్దుబిడ్డ బండారు చంద్రరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం సిపిఐఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభలో కనకయ్య మాట్లాడుతూ 1978 ఎమర్జెన్సీ నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమాలను నిర్వహించిన చంద్రరావు, భీష్మారావు లపై 1985 సంవత్సరం నవంబర్ 5వ తారీఖున పూర్వపు భద్రాచలం డివిజన్ లోని విఆర్ పురం మండలం జీడిగుప్ప వద్ద కాపు కాసి అత్యంత కిరాతకంగా నరికారని ఆ దాడిలో భీష్మ రావు అక్కడికక్కడే మృతిచెందగా 38 రోజులపాటు మృత్యువుతో పోరాడి బండారు చంద్రరావు డిసెంబర్ 13న అమరుడయ్యారని గుర్తు చేశారు. భౌతికంగా చంద్రరావు మన మధ్య లేకపోయినా ఆయన నేర్పిన ఉద్యమ పాఠాలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బండారు చంద్రరావు పేరుమీద మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అమరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఐఎం పార్టీ ప్రస్తుతం కష్ట కాలంలో ఉన్నప్పటికీ తిరిగి పుంజుకొని భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగిరేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజక వర్గం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రలను నేటితరం యువతకు తెలియజేస్తూ పార్టీని పునర్మించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా రవికుమార్ పిలుపునిచ్చారు. చంద్రరావు 39వ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా పార్టీ జెండాను ఎలమంచి రవికుమార్ ఆవిష్కరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు, చంద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి సీత లక్ష్మి, సీనియర్ నాయకులు బిబిజి తిలక్, తదితరులు పాల్గొన్నారు.



# మాలధారణ భక్తులకు అన్నదానం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
 జిల్లా కేంద్రంలోని శబరినగర్ లో శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని మాలాధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొని గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి వారికి మహా నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని అన్నారు. తన తల్లిదండ్రులు సోమగాని రమణయ్య కమలమ్మల జ్ఞాపకార్థం అన్నదాన సేవా కమిటీకి ఆర్థిక సహాయం అందజేశారు. కమిటీ సభ్యులు ఎస్ఎస్ఆర్ ప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి నిర్వాహకులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట నరసయ్య, అంతటి విజయ్, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, మేరెడ్డి ప్రకాష్, మైలారిశెట్టి కృష్ణ, చెంచల లక్ష్మణ్, గుగులోతు వీరన్న నాయక్, కందికట్ల రమేష్, రత్నజ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ప్రభుత్వ హాస్టలను సందర్శించిన తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ

## తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ మెమోను ప్రారంభించారు






 పినపాక, డిసెంబర్ 14(జనం సాక్షి):
పినపాక మండలంలోని ఐలాపురం, గిరిజన గురుకులం, ఎల్ సి రెడ్డి పల్లి ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల, ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో కొత్త డైట్ మెనూ ప్రారంభించిన పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన డైట్ మెనూను ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్, స్టూడెంట్స్ తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐదవ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ లో డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదానికంటే ప్రస్తుత ప్రభుత్వం 40% పెంచిందని ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంక్షేమ స్కూల్స్, హాస్టల్స్ మరింత బలోపేతం అవుతాయన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలలో, కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాగయ్య, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ పాఠశాల, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శాగంపెద్దిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



తిరుమలగిరి (సాగర్) డిసెంబరు 14, (జనంసాక్షి) :
 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి తల్లి శాంతమ్మ శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి తిరుమలగిరి గ్రామంలోని పెద్దిరెడ్డి స్వగృహానికి వెళ్లి శాంతమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబసభ్యులను పరామర్శించినారు.. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ సలహాదారు యడవల్లి నరేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, కుందూరు వెంకట్ రెడ్డి,గౌడపర్తి ప్రసాద్, అబ్బిడి కృష్ణారెడ్డి,చింతల చంద్రారెడ్డి, నందికొండ రామేశ్వరి,శాగం రాఘవరెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,శాగంలింగారెడ్డి, శాగం నాగిరెడ్డి, షేక్ సుభాని , నాగెండ్ల భాస్కర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.



# బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సహపంక్తి భోజనం..

నేరేడుచర్ల,డిసెంబర్ 14 ( జనంసాక్షి) :
 మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో గల మహాత్మా జ్యోతిభా పూలే బిసి గురుకుల బాలుర పాఠశాలలో శనివారం విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో విజయాలు సాధించాలని కోరారు. ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం మెస్ చార్జీలు,కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన డైట్ మెనూను తప్పక అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్ సరిత,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# 38వ మండల పూజ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

దేవరకొండ,డిసెంబర్ 14(జనం సాక్షి)
దేవరకొండ పట్టణంలో ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుతూ వస్తున్న అయ్యప్ప స్వామి మండల మహా పడి పూజ మహోత్సవ పోస్టర్ ను శనివారం గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి,అధ్యక్షులు పెండ్కర్ నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలువేరు చంద్రమౌళి గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మండల పూజ మహోత్సవము, 22వ తేదీన స్వామి వారి ఊరేగింపు, 23వ తారీకు మహా పడిపూజ కార్యక్రమం నల్లగొండ జిల్లాలోనే అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున అయ్యప్ప స్వాములు ,అయ్యప్ప భక్తులు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అయ్యప్ప స్వామివారి కృపకు పాత్రులు కాగలరని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, గోపర్ల శ్రీను చిలుకూరు భద్రయ్య,బెల్లీదే శ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ గౌడ్ నారాయణ దాసు చండీశ్వర్ జల్దా భాస్కర్, నేనావత్ పాండు, కర్నాటి మణిదీప్ తదితర అయ్యప్ప గురుస్వాములు పాల్గొన్నారు.

# రామయ్యకు రూ. 10.49 లక్షల విలువైన రాజదండం సమర్పణ



భద్రాచలం డిసెంబర్ 14 (జనం సాక్షి): భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారికి శనివారం కర్ణాటక రాష్ట్రంలోని ముద్దెనహల్లి శ్రీ మధుసూదనా సాయి గ్లోబల్ హ్యూమానిటేరియన్ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన సాయి రూ. 10.49 లక్షల విలువైన బంగారు రాజ దండాన్ని దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి అందజేశారు. శనివారం రామయ్యను దర్శించుకున్న అనంతరం ఆయన రాయ దండాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు అర్చకులు, ముఖ్య అర్చకులు, ఉప అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.




సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెను సందర్శించి సంఘీభావం తెలిపిన నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేయనున్న స్వతంత్ర అభ్యర్థి, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (పి యు టి యఫ్) పూర్వ రాష్ట్ర అధ్యక్షులు జంగిటి కైలాసం

**భువనగిరి కలెక్టరేట్**




# పెంచిన డైట్ చార్జీల వలన విద్యార్థులకు మేలు..

### జిల్లా అధికారి ధనుంజయులు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14 (జనంసాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచినందున భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ ముఖీ గ్రామంలో శనివారం రోజున మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలను డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి కె.ధనుంజయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల వలన విద్యార్థులకు మంచి ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగభూషణ చారి, అసిస్టెంట్ ప్రిన్సిపల్ వసంత, వార్డెన్ వెంకటేశం, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలు..

బూర్గంపహాడ్ డిసెంబర్ 14 (జనంసాక్షి)
ది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్
మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు శ్రీసత్యనారాయణస్వామి ఆలయం(సత్యదేవుడు)లో శ్రీగాయత్రీ జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో సనాతన ధర్మం పురాణాలకు సంబంధించి రెండవ టర్మ్ క్విజ్ పోటీలను శనివారం నిర్వహించారు. రోజుకొక ప్రశ్న చొప్పున 50 రోజులకు 50 ప్రశ్నలు సామాజిక మాధ్యమంలో ఈ క్విజ్ పోటీ నిర్వహించి 220 మంది పాల్గొనగా మొదటి బహుమతి జాదవుల అనూషకు, రెండవ బహుమతి రేపాక అనూష, మూడవ బహుమతి ముత్తవరపు నాగభవానీలు గెలుపొందగా వారికి జ్యోతిష్య కేంద్రం వ్యవస్థాపకులు దేవులపల్లి సాయికిరణ్ శర్మ చేతులమీదుగా పంపిణీ చేశారు. మూడవ టర్మ్ క్విజ్ పోటీలు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పరశురాం. పరివార్ హిందూ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, సభ్యులు హనుమంతు, రవికిరణ్, గోవర్ధన్, ప్రమీల, ఇందు, వెనీల, రఘు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో డైట్ మెనూ ప్రారంభం

దేవరకొండ, డిసెంబర్ 14(జనం సాక్షి)
పట్టుదల, క్రమశిక్షణ,అంకితభావంతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరవచ్చుఅని దేవరకొండ తెలంగాణ రాష్ట్ర గిరిజన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శ్వేత వైస్ ప్రిన్సిపాల్ డి.స్వాతి పేర్కొన్నారు. శనివారం డైట్ మెనూ ప్రారంభ వేడుకలు,మరియు సహ పంక్తి భోజనాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్ సి ఓ ఇ.బలరాం,గెస్ట్ ఆఫ్ ఆనర్గా గురుకుల సొసైటీ ఓఎస్డి నటరాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం న్యూ కామన్ డైట్ మెనూ,ఎస్ఓపిను విడుదల చేశారు. సహపంక్తి భోజనాలను విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు. అలాగే ఈ సభను ఉద్దేశించి ఆర్ సి ఓ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం,విద్య అందించడంపై ఉన్న చిత్తశుద్ధి పట్ల హర్ష భావం వ్యక్తం చేశారు. గురుకుల ఓ ఎస్ డి నటరాజన్ ప్రభుత్వం అందిస్తున్న నూతన మెనూపైన వివరిస్తూ తదుపరి విద్యార్థులకు ఉన్న రేపటి కర్తవ్యాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు పాల్గొన్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి ఉత్సవాలు

భువనగిరి కలెక్టరేట్ ,డిసెంబర్ 14 (జనం సాక్షి)
మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు, సుజల దాత, భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి ఉత్సవాలు భువనగిరి మండలం టేకుల సోమారం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సమితి నాయకులు చేగూరి మల్లేష్ మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణా రెడ్డి భువనగిరి ప్రాంతంలో అనేక సేవాకార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఆ మహనీయుని సేవలు, త్యాగం మరవరాదన్నారు. అనంతరం చేగూరి మల్లేష్ యువసేన టీం, చేగూరి వంశీ రాజ్ ఆధ్వర్యంలో జిట్టా బాలకృష్ణా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేగూరి ఎల్ల స్వామి, రేఖల సుదీర్, శంకర్, అజయ్, చెన్నయ్,వెంకటేష్, నారగోని రాజు, శ్రీకాంత్, బాలక్రిష్ణ, గణేష్, ఉదయ్, బన్నీ,భాను, ప్రశాంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





# వైభవంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

హుజూర్ నగర్, డిసెంబర్ 14 (జనంసాక్షి):
అంగరంగ వైభవంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు స్థానిక సాయిబాబా మందిరం నందు షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో నేడు దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభించారు. శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు శ్రీ సాయిబాబా వారిని, దత్తాత్రేయ స్వామి వారిని అంగరంగ వైభవంగా శోభాయ మానంగా భక్తుల భజనలచే కోలాటంలచే ఏడు గుర్రాల రథంపై ఊరేగింపుగా నగరపురవీధులలో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరిగి సాయి భక్తుల చేత భిక్షాటన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సమాజం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తోడుపునూరి శేఖర్, జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము, కుక్కడపు రామ్మోహన్ రావు, ఊరే వెంకయ్య, గుండా రమేష్ బాబు, మాశెట్టి శ్రీనివాస్, గోపయ్య, గణేష్, వంకాయల నరసింహారావు, రమణ, నోముల సీతరామయ్య, ముక్కా దనేష్, మైలవరపు నాగేశ్వరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి, కె. స్వామి, చల్లా వెంకటేశ్వర్లు, మహిళా భక్తులు వంకాయల పద్మావతి, వెంకటలక్ష్మి, మామిడి విజయ, యరగాని మౌనిక, పెద్ది పుష్ప, వంకాయల లక్ష్మి, కామేశ్వరమ్మ, ఆలయ ప్రధాన అర్చకులు జానకిరామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం పురుషోత్తంరెడ్డి - పిఆర్ దాతృత్వం

**మృతుని కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం**



మాద్గులపల్లి, డిసెంబర్ 14 (జనంసాక్షి): మాద్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన గడ్డం పురుషోత్తంరెడ్డి -పిఆర్ దాత్రుత్వం ఆపదలోఉన్నటువంటి కుటుంబాలకు అండగా నిలిచి ఆసరా అవుతుందని తాజామాజీజెడ్పిటిసి పుల్లెంల సైదులు అన్నారు. మాద్గులపల్లి కేంద్రానికి చెందిన బత్తిని సాంబయ్య శనివారం అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న యువ జన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తం రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, స్థానిక పార్టీ నాయుకులతో కలిసి మృతుని నివాసానికి వెళ్లిమృతదేహనికి పూలమాల వేసినివాళ్ళర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం మృతుని సోదరుడు పుల్లెంల సతీష్ కు రూ.5000 నగదు ఆర్థికసహాయం అంద జేశారు. అధైర్యపడ వద్దు అండగా ఉండి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందిఉన్నా ఆదుకుంటామనిభరోసాకల్పించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్నగౌడ్,నాయకులు అరూరి నరేష్, కంకణాలు నాగిరెడ్డి, కోటేశ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మనోవేదనకు యువకుడు ఆత్మహత్య



జూలూరుపాడు డిసెంబర్ 14 జనంసాక్షి
మనోవేదన గురై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జూలూరుపాడు మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామం లో చోటుచేసుకుంది. యేసయ్య కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన ఈసం గోవర్ధన్ (18) సంవత్సరాలు డిగ్రీ మొదటి సంవ త్సరం చదువుతున్నాడు. అయితే గత కొంతకాలంగా తన తండ్రి ఈసం రాము మద్యానికి బానిసయ్యి తన ఆలన పాలన బాగోగులు చదువు గురించి పట్టించుకోవడంలేదని కోపంతో గత కొంత కాలం క్రితం తన అమ్మమ్మగారిల్లు అయిన పడమట నర్సాపురం గ్రామానికి వెళ్లి వారి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తన బాగోగుల గురించి ఎవరు పట్టించుకోవడంలేదని తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తి కలిగి నిన్న సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు చీరతో ఉరి వేసుకుని మరణించినాడని మృతుడి తల్లి ఈసం వెంకటలక్ష్మి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెల్లడించారు..

## సాంఘిక సంక్షేమ హాస్టల్లో కాంట్రాక్టర్లు నాణ్యమైన పోషక భోజనం అందించాలి

### రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్

పెనుబల్లి, డిసెంబర్ 14(జనంసాక్షి)
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల హాస్టళ్ల లోవిద్యార్థులకు కాంట్రాక్టర్లు నాణ్యత, శుభ్రమైన పోషక భోజనం అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద అన్నారు, శనివారం పెనుబల్లి మండల పరిధిలోని అడివిమల్లెల – తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, లంకపల్లి, బి సి వెల్ఫేర్ హాస్టళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ప్రవేశపెట్టిననూతన డైట్ మెనూ ను ప్రారంభించారు, అనంతరం పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తో, ప్రభుత్వ ఉద్యోగులు తో కలిసి సహాంపక్తి భోజనం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యకు, హాస్టల్ వసతి, భోజన సదుపాయాలకు పెద్ద పీఠ వేసిందని అన్నారు, నూతన డైట్ మెనూ ద్వారా విద్యార్థి ని, విద్యార్థుల కు పోషకారం అందుతుందని అన్నారు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్య మంత్రి బట్టి కి, జిల్లా మంత్రులు తుమ్మల పొంగులేటి కి విద్యార్థిని విద్యార్థుల తరుపున ఈ సందర్భంగా దయానంద్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ , వైస్ చైర్మన్ కోటేశ్వర రావు, పెనుబల్లి మండలం పార్టీఅధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వర రావు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, సోమరాజు సీతారామా రావు, కీసర శ్రీనివాసరెడ్డి, గూడూరు మాధవ రెడ్డి, మాళోత్ రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరరావు, దొంతు మాధవ,తదితరులు పాల్గొన్నారు.





## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 14 (జనం సాక్షి) :
యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారం గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్లాన్ ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి ఎస్ ఎన్.వి ప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఎస్ఓఇ కన్వీనర్ ప్రిన్సిపల్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా డిఆర్ డిఓ సర్ఫ్ జిల్లాఅధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలోని కాస్మోటిక్ చార్జీలను 17 సంవత్సరాల తర్వాత పెంచిన కొత్త డైట్ మెనూ ఆవిష్కరించారు. అలాగే విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రులతో భోజనం చేసి వంటశాల బియ్యం ప్రొవిజన్స్ ను తనిఖీ చేశారు. పిల్లలు తల్లిదండ్రుల కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

ఖమ్మం, డిసెంబర్ 14, (జనం సాక్షి) :
తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో తెలుగుజాతి గుండెచప్పుడు నందమూరి తారక రామారావు సినీ సినీ వారసత్వానికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు అపూర్వ సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేశారు. ఎన్టీఆర్ తో పాటు పార్టీకి సేవలందించిన సీనియర్ టి.డి.పి క్యాడర్ నాయకులు, కార్యకర్తలకు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని కొనియాడారు, రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు. ఈ పథకాన్ని ఇప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా దాన్ని కొనసాగింపు చేస్తున్నారని ఏ ప్రభుత్వము వచ్చిన తీయజాలరని అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుఅని పేద ప్రజలకు సేవ చేయడానికి నేను రాజకీయాలకు వచ్చానని ఆరోజు ఎన్టీరామారావు అన్న మాటలను ఈరోజు నేతలు గుర్తు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లాది హనుమంతరావు, మంద వెంకటనారాయణ, ఓర్స్ కృష్ణ, తలపనేని జయరాం, మందపల్లి కోటి, చంద్ర రవికుమార్, చెరుకూరు చలపతిరావు, మందడపు సుధాకర్, హనుమంతు రెడ్డి, కుతుంబక కృష్ణ ప్రసాద్, జహీరా బేగం, కర్నాటి సీతారాములు, దామ శ్రీను, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, నారాయణ రావు, పృధ్వి, కూచిపూడి జై, తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన డైట్ చార్జీలతో మెరుగైన విద్యను అభ్యసించాలి

లిఆర్ ఐ ప్రదీప్ రెడ్డి లి
ఆత్మకూర్ ఎస్ :రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి బాలుల వసతి గృహాలకు పెంచిన డైట్ చార్జీలతో విద్యార్థులు ఇంకా మెరుగైన విద్యను అభ్యసించాలని ఆత్మకూర్ ఎస్ మండలం ఆర్ ఐ ప్రదీప్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు ఎస్ లోని షెడ్యూల్ కులాల అభివృద్ధి బాలుర సంక్షేమ వసతి గృహాన్ని తనికి నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సందర్భంగా ఆర్ ఐ ప్రదీప్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనము విద్యను అందించడానికి డైట్ చార్జీలు పెంచిందని పేర్కొన్నారు. పెంచిన డైట్ చార్జీల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ వసతి గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు పెరమళ్ళ రవికుమార్ వెంకన్న రాములు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు భీష్మ చారి ఎల్లయ్య సుమలత మమత రేణుక శిల్ప పల్లవి సరిత వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి పథంలో తిర్లాపురం గ్రామపంచాయతీ..

పొందేందుకు యువతి యువకులకు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈసారి పదవి చేపట్టిన వెంటనే గ్రామంలో గ్రంథాలయం, కమ్యూనిటీ హాలు, డ్రైనేజీ సౌకర్యాలు,అలాగే గ్రామంలో ఒక్క పూరిగుడిస లేకుండా చేయడమే ధ్యేయంగా పెట్టుకొని అర్హులైన పేదవారికి ఇళ్ళు ఇప్పించే ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఆదరించండి మీకు సేవా చేసుకొనే అవకాశం కల్పించాలని కోరారు



## తీర్పులు వెలువరించడం లోక్ అదాలత్ ద్వారానే సాధ్యం

హుజూర్ నగర్, డిసెంబర్ 14 (జనంసాక్షి):
రాజీ పడిన రోజుననే న్యాయస్థానాలు తీర్పులు వెలువరించడం లోక్ అదాలత్ ద్వారానే సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సాధారణంగా న్యాయస్థానాలు తీర్పులు వెలువరించాలంటే న్యాయ ప్రక్రియ ను అనుసరించి ఇరుపక్షాల వాద, ప్రతి వాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, వినిన తర్వాతనే ఒక అవగాహనకు రావలసి ఉంటుందని తదుపరి మాత్రమే తీర్పులు వెలువరించడం జరుగుతుందనీ, ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని సంవత్సరాల సమయం పడుతుందని ఆయన వివరించారు. కానీ లోక్ అదాలత్ లో రాజీ పడిన కేసులలో అదే రోజున తీర్పులు వెలవరిస్తామనీ, ఆ తీర్పులు శాశ్వతమైన వనీ, వాటిపై ఉన్నత న్యాయస్థానాలలో అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉండదని ఆయన వివరించారు. ఆస్తి సంబంధిత వివాదాల మూలంగా క్రిమినల్ కేసులు నమోదవుతున్నాయని అందువల్ల క్రిమినల్ కేసుల నమోదును నివారించడానికి ఆస్తి సంబంధ వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ క్రిమినల్ కేసులలో ముద్దాయిగా ఉండటం మూలంగా అనేక అవకాశాలను కోల్పోవాల్సి ఉంటుందని ముఖ్యంగా యువత ఉద్యోగ సాధనలో, వీసా, పాస్ పోర్ట్ ల సాధనలో పోలీస్ శాఖ నుండి తమపై ఎటువంటి కేసులు లేవని క్లియరెన్స్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుందని, కేసుల మూలంగా యువత తమ బంగారు భవిష్యత్తు ను కోల్పోవాల్సి ఉంటుందని తెలిపారు. అందువల్ల ఎటువంటి ఆస్తి సంబంధ వ్యవహారాలు గాని, కుటుంబ సంబంధ వ్యవహారాలు గాని, ఆర్థిక లావాదేవీల విషయాలు గానీ సామరస్య పూర్వకంగా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం మూలంగా స్వేచ్ఛపూరిత జీవనం కొనసాగించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ లో రాజీ కావడం వల్ల ఇరుపక్షాలు విజయం సాధించినట్లు అవుతుందనీ, ఎటువంటి బేషిజాలకు అవకాశం ఉండదని ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో 1700 క్రిమినల్ కేసులు, 08 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ కేసులలో జరిమానాల రూపంలో 15,00,000 రూపాయలను కోర్టుకు చెల్లించారు. అలాగే కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల బాపతు 35,000 రూపాయలను ఆయా బ్యాంకులకు చెల్లించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ బానోతు సురేష్ కుమార్, లోక్ అదాలత్ సభ్యులు జుట్టు కొండ సత్యనారాయణ, శంకర్ నాయక్, నారాయణరెడ్డి, కొట్టు సురేష్, ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు నరసింహారావు, న్యాయవాదులు ఉప్పల గోపాలకృష్ణమూర్తి, వెంకటేష్ నాయక్, ఉదారి యాదగిరి, మోహన్, లతీఫ్, నాగరాజు, బుడిగ నరేష్, ఒట్టికూటి అంజయ్య, చనగాని యాదగిరి, మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది రవి, సంధ్య, నయీమ్, పారా లీగల్ వాలంటీర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ, టెలికాం, తదితర శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు మానసికంగా. శారీరకంగా దృఢంగా వుండాలి



పాలేరు (14) (జనంసాక్షి):
గిరిజన సంక్షేమ పాఠశాలను శనివారం నాడు అదనపు కలెక్టర్ rశ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా తిర్మలాయ పాలెం.మండలంమాదిరి పురం. గ్రామంలోని గిరిజన సంక్షేమ పాఠశాలను తనికి చేసినారు.పాఠశాల. విద్యార్థులు బ్యాండు మేళా లతో. స్వాగతం పలికారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. పిల్లలు మానసికంగా. శారీరకంగా దృఢంగా వుండాలనే కామన్ డైట్.విధానాన్ని అమలు చేయడం జరుగుతుంది ప్రభుత్వానికి అదనంగా 500కోట్లు బారమైన బాధ్యత గా కామన్ డైట్ ప్రారంభించామన్నారుపేదోని పిల్లలు..కూడా ధనికులు పిల్లలాగా చదవాలని డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు 3నుంచి 7వతరగతి వరకు 950నుంచి1330 8నుంచి10, వతరగతి వరకు1100. నుంచి 1540 రూపాయలుగాను ఇంటర్ నుండి పి.జి విద్యార్దులకు.1500 నుంచి 2100 రూపాయలు పెంచమన్నారు అదే విధంగా కాస్మోటిక్స్ చార్జీలు బాలికలకు 7వాతరగతి వరకు 55 నుండీ 175 11సంవత్సరాల పైబడిన 75నుంచి 275రూపాయలుబాలురు 7వాతరగతి 62నుండి150 రూపాయలు 11 సంవత్సరాల పైగల బాలురకు 62నుంచి 200రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు ప్రతి నియోజకర్గంలో 150కోట్ల తో.ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేశాఖ జాయింట్ సెక్రటరీశ్రీనివాసరెడ్డి సి యి.శంకర్ ఈ ఈ నానాజీ తహసీల్దార్.రామకృష్ణ పాఠశాల. ప్రిన్సిపాల్ భాస్కర్ నాయకులు.చావ శివరామ కృష్ణ. రామసహాయ నరేష్ రెడ్డి విద్యార్థుల తల్లింద్రులు. పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని వడ్డిస్తున్నాం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వానం

**డిసెంబర్ 14 న అన్ని వసతి గృహాలలో కలెక్టర్ హనుమంత రావు**

భువనగిరి కలెక్టరేట్ ,డిసెంబర్ 13 (జనం సాక్షి)
అన్ని వసతి గృహాలలో నాణ్యమైన ఆహారాన్ని వడ్డిస్తున్నామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు అందుకు గాను డిసెంబర్ 14న తల్లిదండ్రుల ను ఆహ్వానించారు.

అమ్మా,
ఈ లేఖ ద్వారా తమరికి ముఖ్యంగా తలియజేయునది ఏమనగా, ప్రభుత్వం వారు వసతి గృహ విద్యార్థుల భోజన ఖర్చులను నవంబర్ 1 నుంచి 40 శాతం పెంచారు. దాంతో పిల్లలకు మరింత నాణ్యమైన ఆహారాన్ని వడ్డిస్తున్నాము. ఈ విషయం మీకు గత నెలలోనే తెల్పి ఉన్నాం. అయితే, ఇప్పుడు మిమ్మల్ని మా వసతి గృహానికి డిసెంబర్ 14 న సమయం ఉదయం 11.00 గం.లకు ఆహ్వానిస్తున్నాం. మీరు మాతో మరియు వసతి గృహానికి వచ్చిన ముఖ్య అతిధులతో కలిసి భోజనం చేయాల్సి ఉంటుంది.ప్రభుత్వం ఈ విధమైన నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది కాబట్టి మీరు తప్పకుండా ఈ సంతోషంలో పాల్గొనగలరని తెలియజేయుచున్నాము.

కావున మిమ్మల్ని ఆహ్వానించనైనది.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..

**గురుకుల హాస్టల్లో 40% డైట్ చార్జీల పెంపు..**

**వంటశాలలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి..**

**సునీల్. ఎస్. హిరేమట్.. రాష్ట్ర జూ పార్క్ డైరెక్టర్. (ఐఎఫ్ఎస్)**

**రాష్ట్ర రైతు వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు.. చెవిటి వెంకన్న యాదవ్**

తుంగతుర్తి డిసెంబర్ 14 (జనం సాక్షి)
విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని రాష్ట్ర జూ పార్క్ డైరెక్టర్ సునీల్ .ఎస్ .హిరేమత్. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ లు అన్నారు శనివారం తుంగర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్ పాస్పోర్ట్ చార్జీల పెంపుతో ఏర్పాటుచేసిన వేడుకలలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా నూతన మెనూను పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యా రాణి, తల్లిదండ్రు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గురుకులాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని దీంతో విద్యార్థుల అభ్యున్నతి కోసం 40 శాతం మేర డైట్ చార్జీలు పెంచిందని అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మంచి భోజనం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మెనూ చార్జీలను రెట్టింపు చేసిందన్నారు. ఈ మేరకు పాఠశాల పరిసరాలను పరిసరాలను వంట, కూరగాయల గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట వండే ముందు సరుకులను ఒకటికి రెండుసార్లు పరిశీలించి పురుగులు లేకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత బాధ్యులపై విద్యార్థులు అనారోగ్యానికి గురైతే వెంటనే వారికి చికిత్స అందించేందుకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న కొన్ని సమస్యలను వెంకన్న యాదవ్ దృష్టికి తీసుకురాగా రెండు రోజులలో నీటి కొరతను తీర్చేందుకు బోర్ వేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ప్రిన్సిపాల్ కు పలు సూచనలు చేశారు అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో





నూతనకల్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సైదులు, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పాఠశాల కమిటీ అధ్యక్షుడు పోలేపాక రామచంద్రు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, నల్లు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉప్పుల రాంబాబు యాదవ్, కుమార్ యాదవ్, రుద్ర రామచంద్రు, గుండగాని మహేందర్, అనుఖ్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా ఉత్తమ రైతు మల్లయ్య ను సన్మానించిన బంధుమిత్రులు



భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 14 (జనం సాక్షి)
ఆరోగ్యవంతమైన సమాజం కోసం, సేంద్రియ పంటలు పండిస్తూ ,ఉత్తమ రైతుగా ఎంపికైన అవార్డు గ్రహీత కంచి మల్లయ్య ను శనివారం రోజు బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.
రసాయన పంటలతో మానవ జీవనం అనారోగ్యాల బారిన పడుతున్న కాలంలో వ్యవసాయ అధికారుల సూచన సలహాల మేరకు పంటలు సాగులో గణనీయమైన ఫలితాలు సాధించడంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయవ్యవసాయ పరిశోధన కేంద్రం అవార్డు ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయం వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ పట్టణంలో శుక్రవారం నాడు జిల్లాలోని భువనగిరి మండలం వీరవెల్లి కి చెందిన రైతు కంచి మల్లయ్య ఉమ్మడి జిల్లాలనుంచి ఎంపిక చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డును అందజేసి ప్రశంసా పత్రం సత్కరించారు. ఉత్తమ రైతుగా సన్మానం పొందిన కృషీవలుడు మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య ఆత్మీయ బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ సేంద్రియ పంటలు పంటలతో ముఖ్యంగా ఒరిగెలు, ఓడిపిల్లు, కుసుమలు, శనిగలు ఉలువలు ఆరోగ్య కరమైన పంటలు పండిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో దొంత సత్యం, చింతమల్ల కృష్ణ ,దొడ్డి స్వామి ఉప్పుల నర్సయ్య, కట్ట సత్యనారాయణ,మాల మహానాడు నాయకులు నోముల ఆంజనేయులు, బొంతల నర్సింగరావు, అరిగే శంకర్, మాదాసు వినోద్ ,కట్టా నగేష్ పెరుమాళ్ళ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుంది ఎంపీడీవో హసిం



ఆత్మకూర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా ఫంక్షన్ సంబరాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో హసిం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందువల్లనే పెరిగిన ధరలకు అనుగుణంగా రెసిడెన్షియల్ స్కూళ్లకు 40 శాతం డైట్ చార్జీలను, 200% కాస్మోటిక్ చార్జీలను పెంచిందన్నారు. పెంచిన ఈ చార్జీల వలన విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు ప్రతిరోజు ఒక పండు,స్వీటు పెట్టవచ్చున్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. మండల విధ్యాధికారి ధారాసింగ్ మాట్లాడుతూ ప్రతిరోజు వంట చేసిన తర్వాత ఉపాధ్యాయులు ఆ వంటని రుచి చేసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జెల్లా వెంకటేశ్వర్లు, ఏటీపీ బిల్ కుష్ జహాని, డిడబ్ల్యు అనిత, ఉపాధ్యాయులు బిక్షపతి, చక్రపాణి, అలీ, కవిత, ప్రసన్న, హెల్త్ సూపర్వైజర్ కవిత, సంధ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి ప్రత్యేక అధికారి, ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులు భోజనం చేశారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..



తుంగతుర్తి డిసెంబర్ 14 (జనం సాక్షి)
ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తునం అంజయ్య (36) గత కొన్ని సంవత్సరాలుగా భార్య పిల్లలతో హైదరాబాదులో స్థిరపడ్డాడు. అక్కడే ఇల్లు కూడా కట్టుకున్నాడు. అతడికి ఇటీవల అప్పులతో పాటు కుటుంబ కలహాలు తోడు కావడంతో తన స్వగ్రామమైన గొట్టిపర్తి గ్రామానికి వచ్చి తనకున్న వ్యవసాయ పొలంను అమ్మకానికి పెట్టాడు వ్యవసాయ పొలం కొనడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో అప్పుల బాధతో బాధపడుతూ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని మరణించాడు మృతుడికి భార్య పిల్లలు కలరు. పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# నాన్న లక్ష్యం నెరవేర్చటానికి మిషిక చారిటీ ట్రస్ట్

**వేతనంలో సగం సేవాసంస్థకు – సంస్థ పౌండర్ ప్రవీణ్‌కుమార్**

కారేపల్లి, డిసెంబర్14(జనంసాక్షి) : సింగరేణి కాలరీస్ కార్మికుడైన నాన్న వాంకుడోత్ గోబ్రియ లక్ష్యం నెరవేర్చటానికి మిషిక చారిటీ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ పౌండర్ వాంకుడోత్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కారేపల్లికి చెందిన ప్రవీణ్‌కుమార్ శనివారం తమ కుమార్తె మిషిక పుట్టిన రోజు పురష్కరించుకోని సంస్థకు సంబంధించి బ్రోచర్‌ను మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ చేతుల మీదిగా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో సంస్థ కార్యక్రమాలను వివరించారు. చండీగర్ లో సోషల్ సైన్స్ మేనేజ్‌మెంట్ రిసెర్చ్ సైంటిస్ట్ పని చేస్తున్న తన వేతనంలో సగం సోషల్ సర్వీస్‌కు వినియోగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తనతో పాటు తన ధర్మపత్ని చెనై లోని కేవీ విద్యానికేతన్ ఉపాధ్యాయురాలు సుభద్ర, సోదరుడు వాంకుడోత్ కృష్ణలు సైతం భాగస్వాములుగా ఉండి వారి వంతుగా వారి వేతనంలో సగం చారిటీ ట్రస్ట్‌కు వినియోగించనున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నా, డబ్బులేక ఉన్నత చదువులు కొనసాగించలేక పోయినా తమ సంస్థ దృష్టికి తీసుకవస్తే సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కారేపల్లి మండలం కొత్తతండాకు చెందిన యువతి ఎంబీబీఎస్ డెంటల్‌లో సీటు సాధించినా పేదరాలు కావటం ఫీజు ఇబ్బందు పడిందన్నారు. ఆమెకు రూ.40వేలు ఆర్ధికసాయం అందించినట్లు తెలిపారు. ఇతరుల వద్ద నుండి ఎలాంటి డోనేషన్లుతీసుకోకుండా తమ కుటుంబ సభ్యుల సంపార్జనతోనే మిషిక ట్రస్ట్‌ను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర కాలెండర్‌ను అవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, లైవ్ జిల్లా ఇంచార్జీ బానోత్ బాలునాయక్, ప్రముఖ రియల్టర్ మదగాని వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు వాంకుడోత్ కృష్ణ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చాలి

**ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వినతి**



కారేపల్లి, డిసెంబర్14(జనంసాక్షి) :

కారేపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు వినతిపత్రం అందజేశారు. 108 ప్రారంభానికి కారేపల్లి పీహెచ్‌సీకి వచ్చిన ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 108 వాహనం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా ఎమ్మెల్యే చొరవతో సాధించుకోవటం జరిగిందన్నారు. 70 వేల జనాభా ఉన్న కారేపల్లి మండలంలో 50 పడకల ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందని భూక్యా వీరభద్రం వైరా ఎమ్మెల్యేకు వివరించారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్పుచేసి 24 గంటల వైద్యం అందించాలని కోరారు. మాణిక్యారం, చీమలపాడు ప్రాంతాలలో పీహెచ్‌సీలు ఏర్పాటు, పల్లెదవాఖానాలలో శాశ్వత వైద్యులు నియామకం, అన్ని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కారేపల్లికి 50 పడకల ఆసుపత్రికి అవసరమని దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తానన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు కొండెబోయిన ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్ ఎం.స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం నిర్వీర్యం

**విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యత - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయకు**

కారేపల్లి, డిసెంబర్14(జనంసాక్షి) : పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో రాష్ట్రం అన్ని రంగాలలో నిర్వీర్యం అయిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ విమర్శించారు. శనివారం కారేపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే పీహెచ్‌సీలో 108 వాహనాన్ని ప్రారంభించారు. వైఎస్ఎన్ గార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్‌లను ఎమ్మెల్యే చేతుల మీదిగా పంపిణి జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్ధికంగా అస్తవ్యస్థంగా ఉన్న రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో గాడిన పెడుతున్నారన్నారు. ఏడాది కాలంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, 55 వేల ఉద్యోగులు కల్పించిన ఘనత సాధించిందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించి, బోనస్‌గా రూ.500 ఇస్తుందన్నారు. ధాన్యం అమ్మిన రెండు రోజులలో రైతు ఖాతాలలో పైకం చేస్తూ రైతు మొహంలో అనందాన్ని నింపుతున్న చరిత్ర కాంగ్రెస్ దన్నారు. పదేండ్లలో చేయని పనులను ఏడాదిలో చేసి చూపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ప్రజల సొమ్మును ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ కుటుంబం దోచుకుందని, ప్రాజెక్టులు పనికిరాకుండా పోయాయన్నారు. తమ అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి కేటీఆర్, హరీష్‌రావులు కపటనాటకాలు ఆడుతున్నారన్నారని దీనిని ప్రజలకు గమనిస్తున్నారన్నారు. వైరా నియోజవర్గంలోని ఐదు మండలాలలోని మూడు పీహెచ్‌సీలకు 108 వాహనం రప్పించానని ఏన్కూర్, జూలూరుపాడు పీహెచ్‌సీ సైతం 108 వాహనాలు తీసుకవస్తానన్నారు. జూలూరుపాడులో 30 పడకల ఆసుపత్రితో పాటు, కారేపల్లి 50 పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానన్నారు. వసతి గృహాలలో విద్యార్థులు కాస్మోటిక్, మెనూ చార్జీలు 100 శాతం పెంచి విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ది తెలియజేసిందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ దేవ్లానాయక్, మల్లెల నాగేశ్వరరావు, దారావత్ వినోద్, కడియాల సుధాకర్, ఎండీ.యాకూబ్ అలీ, కిలారి అప్పారావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, గుగులోత్ భీముడు, దారావత్ భద్రు,వాంకుడోత్ గోపాల్, కిలారి లక్ష్మి, గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూ ప్రారంభం

**వసతి గఅహాలను సందర్శించిన అధికారులు**

కారేపల్లి, డిసెంబర్14(జనంసాక్షి) : రాష్ట్రప్రభుత్వం పెంచిన డైట్ మెనూ శనివారం నుండి అమలుకోని వచ్చింది. వసతి గఅహాలలో కొత్త మెనూను ప్రారంభం. హాస్టల్ బాట కార్యక్రమానికి అధికారులు హాజరై ప్రారంభించారు. కారేపల్లి మండలం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల గేటుకారేపల్లి ని మండల స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా సహకార అధికారి గంగాధర్ సందర్శించారు. వసతి గఅహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా డీసీవో గంగాధర్ మాట్లాడుతూ వసతి గఅహాలలో విద్యారుల ప్రగతిని వారి తల్లిదండ్రులు తెలుకోవాలన్నారు. వసతి గఅహంలో వసతులు, మెనూ అమలు వంటి వాటిని తల్లిదండ్రులు గమనించటం ద్వారా పిల్లలకు నాణ్యమైన ఆహారం, విద్య అందుతుందన్నారు. అనంతరం విద్యారులు చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. మైనార్టీ గురుకులంను సందర్శించిన డీసీవో మెనూ అమలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో సురేందర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఏఈలు కిషోర్, ఎం.రాజశేఖర్, ఎపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# పీఆర్‌టీయు ఆధ్వర్యంలో వనభోజనాలు

**ఆట పాటలతో సందడి చేసిన ఉపాధ్యాయులు**

కారేపల్లి, డిసెంబర్14(జనంసాక్షి) : కారేపల్లి పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షకార్యదర్శులు బాలిన వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో గిద్దవారిగూడెం మామిడితోటలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గని ఆటల పాటలతో సందడి చేశారు. ఈసందర్బంగా పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షకార్యదర్శులు వై.వెంకటేశ్వర్లు, రంగారావులు మాట్లాడుతూ నిత్యం విద్యాపరమైన కార్యక్రమాలలో బీజీ జీవితంలో మార్పు కోసం పీఆర్‌టీయూ వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు వివిధ ఆంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర నాయకురాలు విజయనిర్మల, నాయకులు ఏ.శంకర్, ఎల్.లక్ష్మన్, పద్మావతి, విజయ్‌కుమార్, రత్నకుమార్, సీహెచ్.వెంకటేశ్వర్లు ఎండీ.బాబు, సుబ్బారావు, రమణ, అమృత, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇవాల్టి నుంచి హాస్టళ్ళు ,గురుకులాలకు

# సరికొత్త మెనూ...

**–40 శాతం డైట్ చార్జీలు పెంచిన ప్రభుత్వం**

**–అల్పాహారంలో ఇడ్లీ, వడ, పూరి, బోండా తో పాటు పాలు బూస్ట్.**

**– స్నాక్స్ టైంలో బాయిల్డ్ పల్లీలు, మిల్లెట్ బిస్కెట్లు అల్లం టీ..**

**– విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందేలా మార్పులు...**











మణుగూరు డిసెంబర్ 14 (జనం సాక్షి): మణుగూరు మండల ప్రభుత్వ గురుకుల హాస్టల్ లోని విద్యార్థులకు అందించే పెరిగిన మెనూ చార్జీల పెంపు కామన్ డైట్ మెనూ ఎం జి పి టి బి సి డబ్ల్యూ ఆర్ బాలుర హాస్టల్లో తహసిల్దార్ రాఘవరెడ్డి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణుగూరు మండలంలోని అన్ని హాస్టల్స్ , గురుకుల పాఠశాలలో వంట గదులను పరిశీలించారు. తయారు చేసే వంట మాస్టర్లను ఏ విధంగా తయారు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారి కామన్ డైట్ మెనూ పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల వయసుల వారిగా తరగతి వారిగా సరైనా పోషకాహారాన్ని అందించడం కోసం దాదాపు 40 శాతం ఒకే సారి పెంచటం జరిగింది. గతంలో ఒక విద్యార్థికి ఆహారం కోసం రూ.950 ఖర్చు పెడితే ఇవాళ రూ.1330 వరకు పెంచడం జరిగిందన్నారు. ఒకప్పుడు కాస్మెటిక్ ఛార్జ్ రూ .75 ఉండగా ఇవాళ రూ. 275 వరకు పెంచింది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు, నిరుపేదల విద్యార్థులకు చదువు కోసం కేటాయించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి తల్లిదండ్రులు తరఫున విద్యార్థులు తరఫున మండల అధికారుల టీం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇప్పుడు వరకు ప్రభుత్వ హాస్టల్లో రాగి జావా , కిచిడి ఉప్మా, ఇడ్లీ సాంబార్ టమాటా రైస్ అల్పాహారంగా ఇస్తున్నారు. ఇక నుంచి సాంబార్ ఇడ్లీ పల్లి చట్నీతో వడ, బొండా, ఆకు కూరతో పూరీ,కిచిడి టమాటా చట్నీతో జీరా ఈ,పొంగల్, పులిహోర తో వడ్డించనున్నారు. లంచ్ లో మొదటి బుధవారం, ఆదివారం చికెన్ ,మటన్ గుడ్డు పెట్టనున్నారు. హాస్టల్లోని విద్యార్థులు పౌష్టికాహారం లోపు జరగకుండా ఇంటిలో భోజనం చేసిన విధంగా హాస్టల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రుచికరమైన భోజనాన్ని అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి స్వర్ణ జ్యోతి, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, హాస్టల్ వార్డెన్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజి మార్గమే రాజమార్గం: జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



ఇల్లందు డిసెంబర్ 15 (జనంసాక్షి):
శనివారం ఉదయం స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పీ. బాలకృష్ణ ,జూనియర్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కనీస వేతనాలను 26వేల రూపాయలకు పెంచాలి..

## గంట నాగయ్య... ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి..




తుంగతుర్తి డిసెంబర్ 14 (జనం సాక్షి)
రాష్ట్రంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ ను కనీస వేతనాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం 26వేల రూపాయలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోనీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆ స్కూల్ గేట్ ముందు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 ఏళ్ల నుండి కస్తూర్బా గాంధీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ ను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ చట్టబద్ధ హక్కులు లేకుండా నిరాకరిస్తున్నారని తక్షణమే కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. కేవలం 9750/బి రూపాయలుగా వేతనం చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని కనీస వేతనాల జీవోల ప్రకారం కూడా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ధరలతో పోల్చుకున్నప్పుడు మహిళా కార్మికుల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని అన్నారు. కనీస ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని దీనితో మహిళా కార్మికులు మానసిక ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. స్కావెంజర్,స్వీపర్ మాస్కులు, బ్లౌజులు, రక్షణ పరికరాలు ఇవ్వకుండా వారి అనారోగ్యాలకు గురిగావడానికి కారణం అవుతున్నారని అన్నారు. కస్తూర్బా గాంధీ స్కూల్స్ ని ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేసి సిబ్బందిని నియమించకపోవడంతో ప్రస్తుతం ఉన్న మహిళ కార్మికులపై తీవ్ర పనిభారం, ఒత్తిడి పెరిగిందని అన్నారు. మహిళా సంక్షేమం గురించి పెద్ద ఎత్తున ఆర్భాటాలు చేసే ప్రభుత్వాలు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల బాధలను ఎందుకు గుర్తించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నసీమా, రేణుక,శోభ,వెంకటలక్ష్మి, మహిబు తదితరులు పాల్గొన్నారు.

# కాలయాపన చేయకుండా బాధిత ఉద్యోగ ఉపాధ్యా యులను సొంత ప్రదేశాలకు పంపించాలి

## టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చు మల్ల వెంకన్న




భువనగిరి కలెక్టరేట్ ,డిసెంబర్ 14
( జనం సాక్షి)
ఎలాంటి కాలయాపన చేయకుండా, బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులను సొంత ప్రదేశాలకు పంపించాలని, టియూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చు మల్ల వెంకన్న డిమాండ్ చేశారు.317 భాధిత ఉద్యోగ-ఉపాధ్యాయ మహా ధర్నా ఇందిరా పార్క్ ధర్నా శిభిరం లో మద్దతు ప్రకటించి మాట్లాడుతూ స్థానికులు స్థానికతను కోల్పోయేటట్లు చేసిన జీవో 317 ను వెంటనే ఉప సమహరించుకొని భాధిత ఉద్యోగస్థుల ను తమ స్వంత జిల్లాలకు ఎలాంటి షరతులు లేకుండా పంపించాలని కోరారు.317 పై వేసిన మంత్రుల కమిటీ నివేదికను బయట పెట్టాలన్నారు. స్థానికతను కోల్పోయిన ఉద్యోగ - ఉపాధ్యాయిలు అనేక భాదలకూ గురి అవుతున్నారని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన జి ఒ నుప్రతి పక్షపార్టీ నాయకుడిగా ఉన్నప్పుడు రద్దు చేస్తానని చెప్పిన నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రద్దు చేసి ఎలాంటి కాలయాపన లేకుండా భాధిత ఉద్యోగ ఉపాధ్యాయ స్వంత ప్రదేశాలకు పంపించాలి అన్నారు. అదే విధంగా భవిష్యత్ లో భాధిత ఉద్యోగ మిత్రులు చేసే ప్రతి కార్యక్రమం లో టి యు టి ఎఫ్ ముందుండి పోరాటం చేస్తుందని హామీ ఇస్తూ, జి ఒ 317 భాధిత ఉద్యోగులకు మాత్రమే కాకుండా నిరుద్యోగులకు కూడా ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, ఎక్కువగా ఉన్న జిల్లాలలో ఉద్యోగ ఖాళీలు చాలా తక్కువగా ఉంటాయని కాబట్టి దీనిపై నిరుద్యోగులు కూడా ఉద్యమించే రోజులు రాకుండా స్వంత ప్రదేశాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు నాగేశ్వరావు, విజయ్ కుమార్, సందీప్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేందర్ స్వామి, టి యు టి ఎఫ్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాలా భిక్షమయ్య, కుంచం నర్సింహులు, భాధిత ఉద్యగులు పాల్గొనటం జరిగింది



## వన్ స్టేట్ వన్ మెనూ కార్యక్రమం ప్రారంభం

జూలూరుపాడు డిసెంబర్ 14 జనంసాక్షి
రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ హాస్టల్లో ఒకే రకమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్న ఉద్దేశంతో వన్ స్టేట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జూలూరుపాడు తాసిల్దార్ స్వాతి బిందు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ పడమటి నర్సాపురం గ్రామంలోని ఆశ్రమ పాఠశాల మరియు పోస్టుమట్రిక్ హాస్టల్లో వన్ స్టేట్ వన్ మెను కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కస్తూరిబా, ఆశ్రమ, పోస్టుమట్రిక్ హాస్టల్ లో ప్రభుత్వం పెంచిన 40 శాతం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపుతో విద్యార్థులకు ఎంతో మెరుగైన భోజనం సమకూర్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో ఎంతో ఆరోగ్యంతో చదువుల్లో రాణిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 40% డైట్ చార్జీల పెంపుతో విద్యార్థులకు మాంసాహారం శాఖాహారం, భోజనాలతోపాటు స్నాక్స్ కూడా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 80 శాతం కాస్మెటిక్స్ చార్జీల పెంపుతో విద్యార్థులు తమకు కావాల్సిన వస్తువులను పొందవచ్చునున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను సమకూరుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి విద్యాబుద్ధులను అలమరచుకొని ఉన్నత శిఖరాలను ఊహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం హాస్టళ్లలో పరిసరాలను పరిశీలించారు.వంటశాలలను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డులకు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తులసీరామ్, ఆయా వార్డెన్లు సుభద్ర, తార, శశికళ, పంచాయతీ కార్యదర్శులు హారిక, ఆదూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు..

# తుంగతుర్తి మండల కబడ్డీ అసోసియేషన్ బాడీ ఎన్నిక..

తుంగతుర్తి డిసెంబర్ 14 (జనం సాక్షి)
తుంగతుర్తి మండల కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అబ్జర్వర్ భూలోకరావు. కర్తయ్యలు తెలిపారు. ఈ ఎన్నిక కోసం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 50 కి పైగా సభ్యులు పాల్గొన్నారు మండల కబడ్డీ అధ్యక్షులుగా -గుడిపాటి సైదులు. ప్రధాన కార్యదర్శిగా-గాజుల యాదగిరి. చైర్మన్గా పెద్ద బోయిన అజయ్ . ఉపాధ్యక్షులుగా ఎల్లబోయిన బిక్షం. బొంకూరి జలెందర్. మహిళ ఉపాద్యక్షురాలిగా వీరబోయిన మల్లిక. గౌరవ అధ్యక్షులు-అబ్బగాని సత్యనారాయణ.మద్దెల నర్సయ్య.మల్లపాక సాయిబాబా. కోశాధికారిగా కొండగడుపుల యాకయ్య. ఆర్గనైజింగ్ సెక్రటరీగాచింతకుంట్ల అంబేద్కర్. జాయింట్ సెక్రటరీగా-గాజుల రవిబొంకూరి శ్యామ్.ఆకారపు భాస్కర్.చిటిపాక మహేష్ కార్యవర్గ సభ్యులుగా పులుగుజ్జ యాకయ్య కే అశోక్. ఎస్కే అన్వర్ లు ఎంపికయ్యారు. అనంతరం వీరిని ఘనంగా శాలువాలతో సన్మానించారు తుంగతుర్తి మండల స్థాయిలో జరిగే కబడ్డీ అసోసియేషన్ కు సంబంధించిన సంపూర్ణ అధికారాలు, బాధ్యతలు అప్పగించారు. వీరి యొక్క పదవీ కాలం 4 సంవత్సరా ఉంటుందని అబ్జర్వర్ లు భూలోక రావు మరియు కర్తయ్య గారు తెలిపారు.



# బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ లతో పాటు అగ్రవర్ణం నిరుపేదలు ఐక్యం కావాలి

హుజూర్ నగర్, డిసెంబర్ 14 (జనంసాక్షి): రాజ్యాధికారం సాధించాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలతో పాటు అగ్రవర్ణాలలోని నిరుపేదలు కూడా ఐక్యం కావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శనివారం ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని అనుమాల లింగయ్య భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలోని 56% బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించటం పెద్ద విషయం కాదని, 92 శాతానికి పైగా ఉన్నబీసీలు ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు ఐక్యమైతే తమ అధికారం పోతుందని అగ్రవర్ణాల వారు కులం పేరుతో మతం పేరుతో విడగొట్టి వారు అధికారాన్ని అనుభవిస్తున్నారని, మన దేశంలో బీసీల జనాభా అధికంగా ఉంటుంది కాబట్టి ఎక్కువ జనాభా ఉన్నవాళ్లు ఎక్కడైనా బలవంతులుగా ఉంటారని కానీ ఒక్క మన భారత దేశంలోనే అధిక సంఖ్యలో ఉన్నవారు పాలితులు గానే ఉన్నారని అధిక సంఖ్యలో ఉన్నవారు రాజ్యాధికార గురించి ఆలోచన చేస్తే పిడికెడు మందితో రాజ్యాధికారం చేస్తున్న వారి పీఠాలు కదిలిపోతాయనే భయంతోమత%శీ%రంగు పులిమి కులం రంగు పులిమి ఒక రంగుకు మరో రంగు కలవనీయకుండా ఎక్కువ కులం తక్కువ కులం అని విడగొట్టి ఎన్నాళ్ళైనా ఎన్నేళ్లయినా వారిని కలవకుండా జాగ్రత్త పడుతూ నిచ్చనమెట్ల లాంటి కుల వ్యవస్థను అత్యంత పకడ్బందీగా తయారు చేశారని ఆయన అన్నారు. రాజ్యాధికారం రావాలంటే బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనారిటీలు అలాగే అగ్రవర్ణాలలోని నిరుపేదలందరూ



ఐక్య%శీ% కావాలని మనువాదం నుంచి బయటపడాలని పదవుల కోసం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీ మార్చే నాయకుల నుంచి బిసి వాదాన్ని కాపాడుకుందామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా రాష్ట్ర సమితి సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు.

# పరుష పదజాలంతో దూషించిన మీడియా ప్రతినిధి పై చర్య తీసుకోవాలి

నల్లగొండ బ్యూరో,డిసెంబర్14,(జనం సాక్షి) సోషల్ మీడియా వేదికగా నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశమును పరుష పదజాలంతో దూషించిన ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఎస్పీ పవార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎం ఎస్ పి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ,జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ జర్నలిజం ముసుగులో కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా శాసనసభ్యుడు అనే గౌరవం లేకుండా ఇష్టానుసారంగా దూషించడం తగదన్నారు.ఒక వర్గాన్ని ప్రోత్సహించడం,వర్గాన్ని కించపరిచడం జర్నలిజం అయితే దానికి మాదిగ సమాజం కచ్చితంగా చికిత్స చేస్తుందని విమర్శించారు. కేవలం కులాహంకారంతోనే ఇలాంటి పదజాలం వాడుతున్నారని వారు విమర్శించారు.ఎమ్మెల్యే వేముల వీరేశంకు,మాదిగ సమాజానికి ఆఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు పోలీస్ శాఖ తీసుకునే వరకు ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ , పెరిక ఉమామహేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి



కత్తుల సమ్మె ,చింతా శివశంకర్,కందుల మోహన్, ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కొంపల్లి రమేష్ కత్తుల తులసీదాస్, ఎస్ సి సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూప , మారపాక నరేందర్,కుడతాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్యే బాలు నాయక్

- ◆పదేళ్ల బిఆర్ఎస్ సర్కార్ విద్యను నిర్వీర్యం చేసింది
- ◆డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తాం
- ◆బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల్లో ఒకే విధమైన మెనూ అమలు
- ◆గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు రావాలి
- ◆గురుకుల సంక్షేమ హాస్టల్స్ లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తాం
- ◆మిషన్ భగీరథతో మంచినీటి సమస్యకు పరిష్కారం ఎమ్మెల్యే
- ◆విద్యార్థులు కోరిన వెంటనే నూతన బోరు, రిక్వెస్ట్ బస్టాప్ మంజూరు



కొండమల్లేపల్లి, డిసెంబర్ 14 జనంసాక్షి : హాస్టల్లలో చదివే విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు అందించే భోజనాల్లో నాణ్యత తగ్గితే సహించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుండి తొలగిస్తామని గురుకుల విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య, భోజనం వసతి కల్పించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.మండల కేంద్రంలోని చెన్నారం గ్రామ పంచాయతీ దేవత్ పల్లి గేట్ లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో శనివారం న్యూ కామన్ డైట్ మెనూ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు.అనంతరం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో వసతి గృహాలు, వంటగదిని, స్టోర్ రూమ్, తరగతి గదులను తనిఖీ చేశారు.వంటగదిలో వంట వారితో మాట్లాడుతూ ఎంత మంది వంట వాళ్ళు ఉన్నారని వివరాలు అడిగారు. గురుకుల విద్యార్థులకు నీటి సమస్య బాగా ఉందని అడిగిన వెంటనే మిషన్ భగీరథ ఒక గంట ఎక్కువ ఇవ్వాలని మిషన్ భగీరథ ఏఈను ఆదేశించారు.అనంతరం నూతన బోర్ వేయాలని బోర్వెల్ ను పిలిపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఎస్టి గురుకుల పాఠశాల ముందు రిక్వెస్ట్ బస్టాప్ ను ఏర్పాటుకు ఆర్టీసీ డిఎంను ఆదేశించారు. విద్యార్థులు విద్యాపరంగా రాణించడానికి నైతికంగా ఉన్నత వ్యక్తులుగా అభివృద్ధి చెందటానికి అనుకూలమైన వాతావరణాన్ని అందించే అబ్యాసానికి శక్తివంతంగా గురుకులాలుగా ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం ఎస్టి గురుకుల పాఠశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తికి ఆదేశించారు.వారితోపాటు ఈ కార్యక్రమంలో డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, కొండమల్లేపల్లి స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రేణుక, మిషన్ భగీరథ డిఈ నగేష్, ఎఈ మల్యాద్రి, ఎస్టి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ ఇంద్రావతి, భారతి, డైట్ ఇన్చార్జ్ నాగమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎ కైసర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కొర్ర రాంసింగ్, మాజీ ఎంపిటిసిలు జగన్ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచులు బీమ్ సింగ్, రాములు నాయక్, లాలు నాయక్, అనిత రాములు నాయక్, మాడ్గుల యాదగిరి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,కోట్ల జగదీష్ పటేల్, యేకుల అనిత సురేష్, ఇస్లావత్ సురేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.



# పశ్య వెంకట్ రెడ్డి సేవలు మరువలేనివి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**

హుజూర్ నగర్, డిసెంబర్ 14 (జనంసాక్షి): సిపిఐ నాయకులు పశ్య వెంకటరెడ్డి సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో పశ్య వెంకట్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడంలో వెంకటరెడ్డి ముందుండేవారన్నారు. రాజకీయాలను ఆధ్యాత్మికతను సమదృష్టితో చూసిన కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పశ్య పిచ్చమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకులు జిట్టా కు ఘన నివాళి..



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14(జనం సాక్షి): తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా శనివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద జిట్టా బాలకృష్ణారెడ్డి అభిమానులు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామిడి యాదిరెడ్డి, కొమ్ము భానుచందర్, రామిడి నరేందర్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, చింతల శ్రీశైలం, వంగేటి జంగారెడ్డి, కాసుల సుధాకర్ గౌడ్, బలం రామకృష్ణ, శ్రీను, చీరాల నిఖిల్, గంగాదేవి లింగస్వామి, షైనీ సతీష్, చెరుకు సాయి గౌడ్, శ్యామ్, సామల భరత్ రెడ్డి , వడ్లకొండ మల్లేష్ , బాలమేసి నవీన్, వికాస్ యాదవ్, అజయ్ కుమార్, భాను, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంపాదనను కాపాడుకోవడమే ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యం

## గాదె ఇన్నయ్య, పాశం యాదగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 14 (జనం సాక్షి ): తెలంగాణ సంపాదనను కాపాడుకోవడమే ప్రజాస్వామిక తెలంగాణ లక్ష్యమని తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి అన్నారు. శనివారం తెలంగాణ ప్రజా ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా కేంద్రంలో బెల్లి లలిత హాల్ (పెన్షనర్ భవన్లో జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ అధ్యక్షతన జిల్లా ద్వితీయ మహాసభలను నిర్వహించారు. ఈ మహాసభల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రకృతి ప్రజాస్వామిక తెలంగాణ అంటే తెలంగాణ ప్రజల సంపద అయినా వనరులను కాపాడుకోవడం అని తెలంగాణలో విద్యా, వైద్యం ప్రజలందరికీ దక్కాలని ఆ దిశగా ఉద్యమించి పనిచేయాలన్నారు. పారిశ్రామిక పెట్టుబడి దోపిడీ విదానాలు కారణంగా అడవులు సహజవనరుల ధ్వంసం అవుతున్న వేళ మానవ మనుగడకు ముప్పుగా పరిణమించిన క్రమంలో రాష్ట్రం వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఈ సమస్య పై పోరాడాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆర్ నాగభూషణం, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మైలారం సత్యం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ బట్టు రామచంద్రయ్య, సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి, టిపిఎఫ్ జిల్లా కో కన్వీనర్ కావాలి యాదయ్య , పాకాల వెంకన్న, రాంబాబు, సుధాకర్ రెడ్డి, రాసాల బాలస్వామి, రాసాల నర్సింహ్మా పాల్గొన్నారు.